ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 09 అక్టోబరు, 2026 | పేజీలు : 08

## పాల ఉత్పత్తి, దిగుబడిలో జిల్లాను ముందంజలో నిలవాలి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ : జిల్లాలో పాల ఉత్పత్తి, దిగుబడిలో ముందంజలో నిలిపేవిధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి పై జిల్లా పశు సంవర్ధక శాఖ, సహకార, పరిశ్రమల శాఖ, విజయ డెయిరీ, మెప్మా, ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న పశుసంపద, పాల దిగుబడి, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో పాల దిగుబడి తక్కువగా ఉందని రానున్న రోజుల్లో దిగుబడి శాతం పెరిగేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ రాధా కిషన్, డీడీ ధన్ రాజ్, మోహన్, నవీన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబ ఆస్తులపై సమగ్ర విచారణ

### ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తప్పవు

### మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: కెసిఆర్ కుటుంబ ఆస్తులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్రంగా విచారణ జరుపుతున్నామని రాష్ట్ర కార్మిక,ఉపాధి,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. గురువారం సిద్దిపేటలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో కెసిఆర్‌కు 22 ఎకరాల భూమి ఉండగా,ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యుల పేర్లపై సుమారు 300 ఎకరాల భూమి ఉందనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. సర్వే నంబర్ 325లో 42 ఎకరాల భూమికి సంబంధించి తలెత్తిన వివాదంపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. పాండురంగసాగర్ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీరు ఎలా వెళ్తుందనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. సిద్దిపేట అర్బన్ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి,నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. త్వరలో సిద్దిపేటలో సెంట్రల్ కిచెన్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు టిఫిన్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. సింగరేణి అంశంపై మాట్లాడే ముందు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల తొలగింపుపై,కొత్త గనుల ఏర్పాటు ఎందుకు జరగలేదనే అంశాలపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ,సిద్దిపేట ఆత్మ కమిటి చైర్మన్ పూజల గోపికృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి ,రాజ్‌బహదూర్‌రెడ్డి,అజ్మల్,అత్తు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌టిసి సంస్థను కాపాడండి

### మహబూబాబాద్ ఆర్టీసీ డిపో గౌరవాధ్యక్షుడు బి.అజయ్ సారధి రెడ్డి పిలుపు



ప్రజాపక్షం/మహబూబాబాద్:మహబూబాబాద్‌లో నేడు జరిగే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమిని గెలిపించాలని ఆర్టీసీ సంస్థలు కాపాడాలని కార్మికులకు మహబూబాబాద్ ఆర్టీసీ డిపో యూనియన్ గౌరవాధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర గుర్తింపుకు బస్సు గుర్తుకు రీజియన్ గుర్తింపుకు కాగడా గుర్తుకు ఆర్టీసీ కార్మికులు అధిక సంఖ్యలో తమ ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేస్తూ ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేశామని ఎన్నో కేసులు కూడా పెట్టబడ్డాయని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా గుర్తింపు ఎన్నికల్లో బస్సు గుర్తు కాగడా గుర్తులను గెలిపించాలని కోరారు. పెండింగ్లో ఉన్న డిఏలు పిఆర్సి బకాయిలు విడుదల కోసం ఎంప్లాయిస్ యూనియన్ కూటమినే గెలిపించాలన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ కూటమి గెలుపు ద్వారానే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుందని, విలీన ప్రక్రియను అడ్డుకునేందుకు అధికార పార్టీ కొన్ని సంఘాలకు మద్దతు తెలుపుతుందని, ఆర్టీసీ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు కార్పొరేట్ స్థాయి వైద్యం అందేందుకు ఎంప్లాయిస్ యూనియన్ ని గెలిపించాలన్నారు. మహిళా కండక్టర్లకు డ్రైవర్లకు ప్రత్యేక గదులు డిపోల వద్ద ఏర్పాటు చేయడమే ఈయూ కూటమి లక్ష్యమన్నారు. నేడు ఆర్టీసీ ఎన్నికలు జరుగుతున్నాయి అంటే అది ఎంప్లాయిస్ యూనియన్ పోరాటమేనని, అశ్వద్ధామ రెడ్డి తన సొంత రాజకీయ ప్రయోజనాల కోసమే జేఏసీని రెండుగా చీల్చి కార్మికులను విడగొట్టాడని తెలిపారు. కార్మికులను ఏకం చేయడానికి ఎన్ఎంయు సహకరించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థలు కాపాడడానికి ప్రభుత్వంలో విలీనం చేయడానికి ఎంప్లాయిస్ యూనియన్ కు ఓటు వేయడం ద్వారా ఇవన్నీ సాధ్యమవుతాయని విజ్ఞత గల ఆర్టీసీ కార్మికుల ఓటర్లు ఆలోచించి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గుర్తింపుకు బస్సు గుర్తుపై రీజియన్ గుర్తింపుకు కాగడా గుర్తుపై తమ యొక్క అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించవలసిందిగా బి అజయ్ సారధి రెడ్డి కోరారు.

## ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాపక్షం/వరంగల్ : టిబి ముక్త్ భారత్ సాధనలో యువత, ఎన్‌సిసి క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు చురుకుగా భాగస్వాములు కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. టిబినిర్మూలనలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అనుమానిత కేసులను గుర్తించి సకాలంలో పరీక్షలు, చికిత్స అందేలా చూడాలని సూచించారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన టిబి ముక్త్ భారత్ ఆయుష్మాన్ కోసం జోష్ టీముల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బ్యాక్టీరియా వల్ల కలిగే అంటు వ్యాధి అని, ప్రధానంగా గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని కలెక్టర్ తెలిపారు. చికిత్స పొందని టిబి రోగులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే సూక్ష్మక్రిముల ద్వారా ఇతరులకు వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. రెండు వారాలకు మించి తగ్గని దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, నీరసం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి కఫ్ పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు ఛాతి ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్ధారించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, యువత, ప్రభావశీల వ్యక్తుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యశాఖతో పాటు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పని చేసి వరంగల్ జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా రాణి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఐ. ప్రకాష్, డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ సాజిదా అతహరి, డాక్టర్ అరుణ్ జోషి, డిప్యూటి డెమో ఎస్. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, టిబి రహిత గ్రామాల సర్పంచులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సిసి కమాండర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, విద్యార్థులు, టిబి విభాగ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## క్షయ నిర్మూలనలో సర్పంచ్‌లదే కీలకపాత్ర

ప్రజాపక్షం/ములుగుః గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్మూలనలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని డిఎంహెచ్‌ఓ డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జోష్ కమిటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఐడిఓసిలోని వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 55 జిల్లాలను జోష్ కమిటీల ఏర్పాటుకు ఎంపిక చేయగా ములుగు జిల్లా ఉండడం సంతోషకరమన్నారు. గ్రామాల్లో డిజిటల్ మొబైల్ ఎక్స్‌రే యంత్రాల ద్వారా టిబి అనుమానితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స ప్రారంభిస్తే వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. గుర్తించిన టిబి బాధితులకు పోషకాహారం కోసం ప్రభుత్వం బ్యాంక్ ఖాతాలో రూ.1000 అందిస్తుందని తెలిపారు. 'టిబి హారేగా..దేశ్ జీతేగా' లక్ష్యంతో అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చికిత్సతో కోలుకున్న ఇద్దరిని 'టిబి ఛాంపియన్స్'గా గుర్తించి సన్మానించామని, టిబి నియంత్రణలో కృషి చేసిన 11 మంది సర్పంచ్‌లను కూడా సత్కరించినట్లు చెప్పారు. అనంతరం టిబి నిర్మూలనకు సిబ్బంది, సర్పంచ్‌లు ప్రతిజ్ఞ చేశారు.

## స్మశానానికి దారేది...!

ప్రజాపక్షం/వెంకటాపురం (నూగురు) : మండలంని ఉప్పేడ్ వీరాపురం గ్రామపంచాయతీ వెంగళరావుపేట గ్రామంలో మానవత్వాన్ని ప్రశ్నించే సంఘటన దృశ్యాలు వెలుగు చూశాయి గ్రామంలో స్మశాన వాటికకు వెళ్ళడానికి కనీసం దారి లేకపోవడంతో మృతదేహాన్ని నడుము లోతు బురదలో మోస్తూ తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు అడుగుల లోతులో మృతదేహాన్ని మోసుకెళ్ళిన ఆ దృశ్యం గ్రామప్రజలను కదిలించింది. అనేకసార్లు పంచాయతీ మండలాధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను అభ్యర్థించిన ఎలాంటి చర్యలు లేకపోవడం పై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చివరి గమ్యమైన స్మశాన వాటికకు చేరుకోలేని స్థితి మానవత్వానికి తగినదేనా అని ప్రశ్నిస్తున్నారు. వెంటనే పక్క రహదారి నిర్మించాలని అప్పటివరకు తాత్కాలిక దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## గోపా జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/తొర్రూరు : మహబూబాబాద్ గోపా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ రాష్ట్ర గోపా అధ్యక్షులు బండి సాయన్నగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగాని రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లా గోపా జిల్లా అధ్యక్షుడిగా వడ్లకొండ సుభాష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, కోశాధికారిగా కంకటి ముక్తీశ్వర్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీని రాష్ట్ర నాయకులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రానున్న కాలంలో రాజకీయ శక్తిగా ఎదిగి రాజ్యాధికారం దిశగా సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుభాష్‌గౌడ్, తాళ్లపల్లి రమేశ్‌గౌడ్‌లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలోని ఎక్కడైనా గౌడ కులస్తులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ముందు వరుసలో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు చీకటి శ్రీనివాస్‌గౌడ్, ముత్తం వెంకన్నగౌడ్, మాచర్ల రమేశ్, రవీందర్, నాగరాజు, రావుల యాదగిరి, దేశగాని కుమార్, మహేందర్, అశోక్, శేఖర్, వెంకన్న, పులి ముత్తిలింగం, నర్సయ్య, శోభన్‌బాబు, రామూర్తి, రమేశ్, తండ ప్రభాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## 11 నుండి భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలు




ప్రజాపక్షం/ఖిలా వరంగల్‌ః నగరంలోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి భద్రేశ్వర దేవస్థానంలో ఈ నెల 11 నుండి 21 వరకు 11 రోజుల పాటు శరన్నవరాత్రి దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఈవో రామల సునీత తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల కరపత్రికను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక అలంకరణల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. 11న బాలాత్రిపుర సుందరి, 12న అన్నపూర్ణాదేవి, 13న గాయత్రీదేవి, 18న భద్రకాళి మహాదుర్గ(సద్దుల బతుకమ్మ), 19న మహిషాసుర మర్దిని అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 20న విజయదశమి సందర్భంగా తెప్పోత్సవం, 21న భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం, పుష్పయాగం, నీరాజన మంత్రపుష్పాలు, మహాదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈవో రామల సునీత మాట్లాడుతూ ఉత్సవాలకు వేలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, విద్యుత్ దీపాలంకరణ, పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లడ్డూ, పులిహోర ప్రసాదాల పంపిణీతో పాటు ఎన్‌సిసి వాలంటీర్లు, సేవా సభ్యుల సేవలను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు కూచన హరినాథ్, నవీన్, అర్చకులు నాగరాజుశర్మ, గణేష్, దత్తు, సాయి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు చోటివ్వాలి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్‌ః ఉర్సు దసరా ఉత్సవ కమిటీలో స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబీకులు, ఆర్యసమాజ్ కుటుంబాలకు సముచిత స్థానం కల్పించాలని ఆర్యవైశ్య కుటుంబీకులు కోరారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఉర్సు గ్రామానికి చెందిన పలువురు సమరయోధులను గుర్తించి వారి కుటుంబాలను ఉత్సవ కమిటీలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉర్సులో ఆర్యసమాజ్ ఉద్యమానికి ప్రత్యేక చరిత్ర ఉందని తెలిపారు. ఆర్యసమాజ్ అమర్ హై, ఓంకార్ కా జెండా నినాదాలతో గుర్రాలపై ఓంకార్ జెండాలతో వచ్చి దసరా గుట్ట వద్ద ఎగురవేసిన అనంతరం రావణ బ్రహ్మ పటాన్ని దహనం చేసే సంప్రదాయం కొనసాగేదని వివరించారు. ఆర్యసమాజ్ కార్యకర్త దాసి రాందేవ్ తండ్రి, కీర్తిశేషులు డాక్టర్ దాసి రాజమల్లయ్య



1969 నుండి ఉర్సు శివాంజనేయ దేవస్థానం నుండి ఓంకార్ జెండాతో దసరా వేడుకలకు బయలుదేరేవారని గుర్తు చేశారు. మైసూర్ ప్రాంతం తర్వాత వరంగల్ జిల్లా ఉర్సు దసరా ఉత్సవాలు, రెండవ స్థానంలో నిలిచే స్థాయికి అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కార్యనిర్వాహకులు, కమిటీ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ



ప్రజాపక్షం/నర్సంపేట: అక్టోబర్ 16న వరంగల్ పట్టణం శివనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో జరగనున్న బిసి హక్కుల సాధన సమితి 2వ మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను నర్సంపేట మండలం ఇటుకాలపల్లిలో బిసి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జి పుల్లూరి కుమారస్వామి మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభాలెక్కలతో పాటు బిసి కులాల వారిగా జనాభా లెక్కలు తీయాలని, ఒక్కో కులానికి ఒక్కో యూనిక్ నెంబర్ ఇవ్వాలని బిసిల జనాభా లెక్కల ప్రకారం విద్య ఉద్యోగ, రంగాల్లో స్థానిక సంస్థలలో అసెంబ్లీలో పార్లమెంటులో బడ్జెట్లో బిసిల వాటా బిసిలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ హక్కులు సాధించకపోతే రాబోయే రోజుల్లో బిసిల అస్తిత్వం దెబ్బతింటుందన్నారు. హక్కుల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొనే లక్ష్యంతో రాజకీయ పార్టీలకు అతీతంగా 12 మండలాల నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు హాజరు కాబోతున్నారన్నారు. ఈ మహాసభల విజయవంతానికి పోస్టర్ లు, మైక్ ప్రచార జాత వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ఈ మహాసభలను బిసిలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకల మధ్రి సంపత్, పెండెం బిక్షపతి, బోరగాని రవి, ఎండి యాకూబ్ పాషా, గౌస్ పాషా, లకిడె రాజేశ్వరరావు, ఆరె సాంబయ్య, తాళ్ళపెల్లి రాజన్న, మహిళా నాయకురాలు విజేత, ఇబ్బం పాషా, బొందాలు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రుల ఓటు నమోదుకు గ్రామ ఇన్‌చార్జిల నియామకం

ప్రజాపక్షం/ఖానాపురంః వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ఖానాపూర్ క్లస్టర్ పరిధిలో గ్రామాల వారీగా ఇన్‌చార్జిలను నియమించినట్లు క్లస్టర్ ఇన్‌చార్జిలు ఆబోతు అశోక్, దాసరి రమేష్ తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎంఎల్‌సి ఎన్నికల ఓటరుగా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. గతంలో ఓటు ఉన్నవారు సైతం కొత్తగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్, ఓటరు కార్డు, ఫోటో, ఫోన్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. గ్రామాల్లోని పట్టభద్రులను గుర్తించి ఓటు నమోదు చేయించడం ఇన్‌చార్జిల బాధ్యతగా అప్పగించినట్లు చెప్పారు. ఖానాపూర్ గ్రామానికి గంగాపురం అఖిల్, మలికంటి సాయి, నల్లగుంట్ల పృథ్వీ, రాగంపేటకు కందిమల్ల బిక్షపతి, కొత్తూరుకు పోతరాజు దేవేందర్, రంగాపురానికి బొమ్మెర మునేందర్, కొయ్యడి శ్రీనివాస్, మనుబోతులగడ్డకు ఎస్‌కే నాగుల్ మీరా, బండమీది మామిడితండాకు బోడ శంకర్‌ను ఇన్‌చార్జిలుగా నియమించినట్లు తెలిపారు. మండలంలోని పట్టభద్రులు తమ గ్రామ ఇన్‌చార్జిలను సంప్రదించి ఓటు నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, మాజీ ఏఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాలకు చెక్..రీ సర్వేనే మార్గం

ప్రజాపక్షం/నెక్కొండః భూమి హద్దుల విషయంలో తలెత్తే వివాదాలకు రీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ అధికారులు రైతులకు సూచించారు. వెంకటాపురం గ్రామ చావడిలో తహసీల్దార్, ఆర్ఐ, సర్వే బృందం ఆధ్వర్యంలో రైతులకు రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గట్ల పంచాయతీలు, కుటుంబ వివాదాల కారణంగా రీ సర్వే పురోగతికి ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. ఇప్పటి వరకు గ్రామంలో 676 ఎకరాల 36 గుంటల్లో 520 పార్సిళ్ల సర్వే పూర్తయిందని, ఇంకా సుమారు 700కు పైగా సర్వేలు చేయాల్సి ఉందన్నారు. సర్వేయర్లు క్షేత్రస్థాయికి వచ్చే లోపే రైతులు తమ భూముల హద్దులను పరస్పర అంగీకారంతో నిర్ణయించుకోవాలని సూచించారు. కొలతల సమయంలో గొడవలు, గట్టు తగాదాలకు తావులేకుండా రైతులు సర్వే బృందానికి సహకరించాలని కోరారు. ముందస్తు ప్రణాళిక రూపొందించి, జిపిఓల ద్వారా రైతులకు కనీస మూడు రోజుల ముందుగానే నోటీసులు అందించాలని సర్వే బృందానికి తహసీల్దారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ప్రభాకర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ హంస నరేందర్, జిపిఓలు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, వార్డు సభ్యులు, పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## పోషకాహారమే ఆరోగ్యానికి పునాది

ప్రజాపక్షం/నెక్కొండః ఆరోగ్యకరమైన జీవనానికి పోషకాహారమే పునాది అని సూరిపల్లి అంగన్‌వాడీ 2 టీచర్ ఈ నిర్మల అన్నారు. గురువారం సూరిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారం శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థితిపైనా ప్రభావం చూపుతుందన్నారు. పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభించడంతో పాటు పిల్లల ఎదుగుదల, సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలిపారు. అందుబాటులో ఉన్న వివిధ రకాల ఆహార పదార్థాల్లో పోషక విలువలు ఉన్న వాటిని ఎంపిక చేసుకోవడంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ 1 టీచర్ స్వరూప, సర్పంచ్ రజిత సురేష్, ప్రాథమిక పాఠశాల టీచర్లు రేణుక, సంధ్యారాణి, సత్యనారాయణ, ఆశా వర్కర్ మాతంగి హైమ, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై విస్తృత అవగాహన

ప్రజాపక్షం/గోవిందరావుపేట: వన్యప్రాణుల సంరక్షణ అటవీ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తాడ్వాయి అటవీ డివిజన్‌లో వన్యప్రాణి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ అవగాహన సంరక్షణ కార్యక్రమాలు చేపట్టారు వారోత్సవాల ప్రారంభంలో ప్రజలు అటవీ శాఖ సిబ్బంది విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు అనంతరం పలు పాఠశాలల్లో విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ అడవుల ప్రాధాన్యత పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు కొడిశాల గుత్తికోయ హాబిటేషన్‌లో ప్రజలు కొడిశాల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కూడా వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వన్యప్రాణుల రక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం వన్యప్రాణులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అటవీ శాఖ అధికారులు సూచించారు. అడవుల మానవ జీవనానికి అందించే ప్రయోజనాలు వాతావరణ పరిరక్షణలో అడవుల పాత్రను విద్యార్థులకు తెలియజేశారు వన్యప్రాణులను వేటాడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అక్రమ వేటకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అటవీ శాఖ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు వన్యప్రాణి వారోత్సవాల ముగింపు సందర్భంగా అక్టోబర్ 8న వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు. తాడ్వాయి ఎఫ్‌డీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ తాడ్వాయి ఎఫ్ఆర్ఓ తాడ్వాయి రేంజ్ సిబ్బంది బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన చెత్తా చెదారం శుభ్రం చేయించిన సర్పంచ్

ప్రజాపక్షం/తాడ్వాయి: మండలంలోని లింగాల గ్రామ పంచాయతీ లవ్వల గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిచెట్లు పెరుకుపోవడంతో డోజర్ బండితో చెత్తచెదారాన్ని తొలగించడం జరిగింది. బతుకమ్మ కోసం స్థలం గుర్తించడంతో పాటు శుభ్రం చేయించారు. కొత్తగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాన్ని సర్పంచ్ మొగుళ్ళపల్లి రవీందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడెమ్ రాజేష్, ఉప సర్పంచ్ నాలి ఉషారాణి, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

# సంఘమిత్రలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జిల్లా కేంద్రం లోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ సుమ, సంఘమిత్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ,కరస్పాండెంట్ రవీందర్‌లు హాజరయ్యారు. సందర్భంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి డివిజన్ కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ, ఆడపిల్లను పుట్టనిద్దాం పెరగనిద్దాం ఎదగనిద్దాం అనే గొప్ప నినాదాలతో ఎస్ఎఫ్ఐ ఈ జిల్లాలో రాష్ట్రంలో దేశంలో విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తుంది అన్నారు. విద్యార్థులసమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం దేవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ, కుమ్మరి రాజు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు అఖిల్, అజయ్ సాగర్, కళ్యాణ్ రామ్, విష్ణు, అఖిల్, జిల్లా గర్ల్స్ కమిటీ అనుష, స్వాతి, రశ్మిత తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/చిట్యాలః** మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని చిట్యాల ఎస్ఐ పి సతీష్ సూచించారు. చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం యుగంధర్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని కొనసాగించాలని సూచించారు. యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్‌లను ఎస్ఐ సతీష్ పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యుగంధర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గణపురంః** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ గురువారం కోరారు. వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ మేళా యువతకు ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు. అర్హత కలిగిన యువత తమ విద్యార్హతల ధృవపత్రాలతో హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రముఖ న్యాయవాది సన్నీ కుమార్‌కు పితృ వియోగం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది తనుగుల సన్నీ కుమార్ తండ్రి తనుగుల సాంబయ్య (డేవిడ్ రాజ్) అస్వస్థతతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. వార్త తెలిసిన వెంటనే పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, మృతుడి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని కుటుంబానికి ధైర్యం చెబుతూ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనగా, విషాదఛాయలు అలముకున్నాయి.సాంబయ్య భౌతికకాయానికి తెలంగాణ బార్ అసోసియేషన్ నాయకులు బైరపాక జయాకర్ ,ముద్దసాని సహోదర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం నివాళులర్పించింది. ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరిరాజు, వార్డు సభ్యులు తనుగుల సందీప్, భయ్యా కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు నత్తి రవీందర్, మాజీ ఎంపీటీసీ నత్తి తేజకుమారిసుధాకర్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నత్తి ఆనందరావు, నియోజకవర్గ సేవా దళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు, సందీప్, మాజీ డైరెక్టర్ నత్తి సుధాకర్, విద్యావంతుడు నత్తి చందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్ల కిరణ్, రేవూరి జయపాల్ రెడ్డిలతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తనిఖీ



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ సర్కిల్ పరిధిలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్, 132/32 కెవి భీమదేవరపల్లి సబ్‌స్టేషన్‌ను టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు.మండల పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న విద్యుత్ సరఫరా పరిస్థితి, వినియోగదారులు ఎదుర్కొంటున్న వోల్టేజ్ హెచ్చుతగ్గులు, తక్కువ వోల్టేజ్ సమస్యలు, ఫీడర్ల పనితీరు తదితర అంశాలపై సీఎండీ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయా సమస్యలకు కారణాలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఇప్పటికే చేపట్టిన చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా సీఎండీ క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా మాట్లాడి విద్యుత్ సరఫరా సమయంలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలోనే త్వరిత గతిన గుర్తించి పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.వినియోగదారులకు నాణ్యమైనవిద్యుత్ సరఫరా అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని సీఎండీ పేర్కొన్నారు. అలాగే సబ్‌స్టేషన్‌లోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, బ్రేకర్లు, ఇతర విద్యుత్ పరికరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిచేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి, విద్యుత్ సరఫరా పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సీఎండీ సూచించారు. సీఎండీ వెంట హన్మకొండ ఎస్ఈ సామ్య నాయక్ , ఏడీఈ వంశీ, రాజేశ్వర్ రావు , ఏ.ఈ లక్ష్మణ్ నాయక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో విజయదశమి మహోత్సవాలు



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** హనుమకొండ సాయిబాబా మందిరంలో ఈ నెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు విజయదశమి మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు మందిర ధర్మకర్తల మండలి వెల్లడించింది. ఈ సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల వివరాలతో రూపొందించిన కరపత్రాన్ని మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ప్రవాస భారతీయుడు అనిల్ రెడ్డి, మందిర ధర్మకర్తలు వెయ్యి గండ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆవిష్కరించి భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే విజయదశమి మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సాయిబాబా భక్తులు కుటుంబ సమేతంగా ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని మందిర ధర్మకర్తలు కోరారు. భక్తుల భాగస్వామ్యంతో విజయదశమి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ధర్మకర్తలు తెలిపారు.

# జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వరంగల్:** అక్టోబర్ 16న వరంగల్ పట్టణం శివనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో జరగనున్న బిసి హక్కుల సాధన సమితి 2వ మహాసభల గోడ ప్రతులను కెఎల్ మహేంద్ర నగర్ లో బిసి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి వరంగల్ మండలం అధ్యక్ష, కార్యదర్శులు పరికరాల రమేష్, కట్కోజు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభా లెక్కలతో పాటు బిసి కులాల వారిగా జనాభా లెక్కలు తీయాలని, ఒక్కొ కులానికి ఒక్కో యూనిక్ నెంబర్ ఇవ్వాలని బిసిల జనాభా లెక్కల ప్రకారం విద్య ఉద్యోగ, రంగాల్లో స్థానిక సంస్థలలో అసెంబ్లీలో పార్లమెంటులో బడ్జెట్‌లో బిసిల వాటా బిసిలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ హక్కులు సాధించకపోతే రాబోయే రోజుల్లో బిసిల అస్థిత్వం దెబ్బతింటుందన్నారు. హక్కుల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొనే లక్ష్యంతో రాజకీయ పార్టీలకు అతీతంగా 12 మండలాల నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు హాజరు కాబోతున్నారన్నారు. ఈ మహాసభల విజయవంతానికి పోస్టర్ లు, మైక్ ప్రచార జాత వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ఈ మహాసభలను బిసిలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాసీం, రషీద్ షాభానా, లక్ష్మి, స్వరూప, ఖైరూన్, షహీన్, కోన వరలక్ష్మి, జహంగీర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబటి శ్రీనివాస్,డోలి సత్యనారాయణకు రాజేష్ ఖన్నా శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ జన సమితి (టీజేఎస్) నూతన రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులకు కీలక బాధ్యతలు దక్కడం పట్ల తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి పనిచేసిన ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ గంగపుత్రను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా,ప్రముఖ విద్యావేత్త, ఉద్యమ నాయకుడు డాక్టర్ డోలి సత్యనారాయణ గంగపుత్రను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల రాజేష్ ఖన్నా గంగపుత్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఉద్యమ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఇద్దరు నాయకులు తమ అనుభవంతో కృషి చేస్తారని ఆయన ఆకాంక్షించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అంబటి శ్రీనివాస్ గంగపుత్ర,డాక్టర్ డోలి సత్యనారాయణ గంగపుత్రలు టీజేఎస్ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, తెలంగాణ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# హసన్‌పర్తి రోడ్డు మరమ్మతు పనులను అభినందిస్తున్న వాహనదారులు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ కరీంనగర్ రహదారి మరమ్మతు పనులతో పాటుహసన్ పర్తి మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులను ప్రయాణికులు వాహనదారులు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గతంలో ఎక్కడికక్కడ గుంతల మయమై ఉండేదని ఈరోడ్డు వెంబడి ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులుఎదుర్కొనే వాళ్ళమని ప్రయాణికులు వ్యక్తం చేశారు. ముఖ్యంగా హసన్ పర్తి పెద్ద చెరువుమూలమలుపు దగ్గర రోడ్డుఇరుకుగాఉండడంతో వాహనదారులు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళని పేర్కొన్నారు.ఇప్పుడు మూలమలుపుసమీపంలో డబుల్ రోడ్డు చేయడం ద్వారా ప్రయాణికులకు ఇబ్బంది లేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ చొరవతో ఈ రోడ్డును మరమ్మత్తులు చేయడం ఆనందంగా ఉందని ప్రయాణికులు అన్నారు హనుమకొండ నుండి ఎలుకతుర్తి వరకు రోడ్డు మరమ్మతుచేయడం ద్వారా వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వాహనాల బహిరంగ వేలం ద్వారా 5.11 లక్షల ఆదాయం

**ప్రజాపక్షం/కాటారం:** కాటారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు.జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ,భూపాలపల్లి పర్యవేక్షణలో నిర్వహించిన వేలం విజయవంతంగా సాగింది,మొత్తం 39 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో వాహనం మొత్తం 40 వామనాలకు వేలం వేసారు.ప్రభుత్వం నిర్ణయించిన అప్‌సెట్ ధర 3,34,400 కాగా బహిరంగ వేలం ద్వారా 5,11,530 ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన అప్‌సెట్ ధర కంటే అదిక మొత్తానికి వాహనాలు వేలం కావడంతో ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

# బతుకమ్మ వేడుకల్లో జాగ్రత్తలు తప్పనిసరి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహిచేందుకు నిర్మాహకులు,యువత ప్రజలు పోలీస్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని సిఐ వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలో సూచించారు.పండుగ సందర్భంగా ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.బతుకమ్మ కార్యక్రబాల నిర్వాహకులు ముందుగా సంబందిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి అవసరమైన అనుమతులు సూచనలు తీసకోవాలని తెలిపారు.ప్రధాన రహదారులు,కూడళ్లలో రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేసారు.మద్యం సేవించి అల్లర్లు,గొడవలకు పాల్పడడటం,అసభ్యకరంగా ప్రవర్తించడం చేయరాదని,డిజే,సౌండ్ సిస్టం వినియోగించే సమయంలో పోలీసుల నిబంధనలు పాటించాలని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,అత్యవసర పరిస్థితుల్లో 112కు డయల్ చేయాలని తెలిపారు.పండుగల సందర్భంగా ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# బాలల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ప్రజాపక్షం/పరకాల :** అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహారం, బాలల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల లోని ఆర్ఆర్ గార్డెన్స్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యత, బాలల ఆరోగ్యంపై ప్రజల్లో గణనీయమైన అవగాహన పెరిగిందన్నారు. గతంలో పిల్లలకు కేవలం అన్నం తినిపించడం పైనే దృష్టి ఉండేదని, ప్రస్తుతం కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పప్పులు వంటి వివిధ రకాల పోషకాహారాన్ని అందించాల్సిన అవసరంపై అవగాహన పెరిగిందన్నారు. ఈ మార్పు అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న నిరంతర కృషి ఫలితమేనని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో చిన్నచిన్న మార్పుల ద్వారా పోషకాహార వైవిధ్యాన్ని పెంచాలని సూచించారు. ఆహార పదార్థాల్లో ఆకుకూరలను చేర్చడం, పిల్లలకు అందించే ఆహారంలో వివిధ రకాల పోషక పదార్థాలను వినియోగించడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనతను నివారించడంతో పాటు వారి సమగ్ర ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చన్నారు.ప్రస్తుతం జిల్లాలో సా




మ్ (చిన్నారుల్లో తీవ్ర పోషకాహార లోపంతో ఎత్తుకు తగిన బరువు లేకపోవడం), మామ్ (మితమైన పోషకాహార లోపం) పిల్లల సంఖ్య గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిందని, అయినప్పటికీ ఒక్క సామ్ కేసు కూడా జిల్లాలో ఉండకూడదనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా వివిధ స్థాయిల్లో చురుకుగా మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బందిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. ఇదే విధంగా సేవలను కొనసాగిస్తూ, పిల్లలకు, సమాజానికి మరింత సహకారం అందించి, మరింత అభివృద్ధిని తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డీఎస్.వెంకన్న మాట్లాడుతూ *ట అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీ లు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందుతుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రా ల ద్వారా అందుతున్న సేవలను అభినందించారు. అం గన్వాడి కేంద్రాలలో పిల్లల నమోదు, పనితీరు మె రు గ్గా ఉండటంతో పాటు పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లను కలెక్టర్ చేతుల మీదుగా ప్రశ ంసా పత్రాలను అందజేశారు.పోషణ లోపం నుం డి చి న్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలను ఆరోగ్యవంతులుగా చేయడంపై ప్రతిజ్ఞ చేయించారు. పోషణ అవగాహన కల్పించడంలో భాగంగా సామూహిక శ్రీ మంతాలు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది.పెద్దకోడేపాక గ్రామానికి చెం దిన ఏడు నెలల చిన్నారి బాలిక మహానుు ఎత్తుకొని కలెక్టర్ అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఏకు దివ్య, కౌన్సిలర్ బొ చ్చు శ్యా మల, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విశ్వజ, ఎంపీడీవో రామకృష్ణ, తహసిల్దార్ విజయలక్ష్మి , మెడికల్ ఆఫీసర్ ది వ్య, సిడిపిఓలు స్వ రూ ప, స్వాతి, సింధూజ, సూపర్వైజర్లు, అంగన్వాడి టీ చ ర్లు, గర్భిణీలు, బాలింతలు, స్థా నిక మహిళలు పాల్గొన్నారు.

## బతుకమ్మకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/పరకాల :** పరకాలలో బతుకమ్మ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా పరకాల లో బతుకమ్మ ఉత్సవాలు జరిగే దామెర చెరువు, అంగడి మైదానం ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దామెర చెరువు అంగడి మైదానంలో చేయాల్సిన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పరకాల ము న్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, ఆర్డీవో డిఎ స్. వెం కన్న, తహసిల్దార్ విజయలక్ష్మి , కౌన్సిల ర్లు బ ం డి శ్రీధర్, అల్లె దశరథం, కుక్కల విజ య్, ఏఈ ప్రవీణ్ కుమార్, టిపిఎస్ రాజ్ కు మార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్‌కు ప్రతిష్ఠాత్మక డైనమిక్ స్కూల్ అవార్డు




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా ఎడ్యుకేషన్ సమ్మిట్ లో హనుమకొండకు చెందిన గోల్డెన్ ఓక్ స్కూల్ ప్రతిష్ఠాత్మక “డైనమిక్ స్కూల్ అవార్డు”ను అందుకుంది. విద్యా రంగంలో పాఠశాల అందిస్తున్న విశిష్ట సేవలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చే స్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని పాఠశాల తరఫున చైర్మన్ గంట రవికుమార్, ప్రిన్సిపాల్ దీప్తి బాసాని స్వీకరించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తుందని చైర్మన్ రవికుమార్ తెలిపారు.

## బిజెపి వ్యతిరేక ఓటు నిర్మూలనే మోదీ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** దేశంలో హిందూ బ్రాహ్మణ పాసిజాన్ని బ్రాహ్మణీయ పాసిజాన్ని అమలు చేస్తూ వ్యతిరేకిస్తున్న పౌర సమాజపు ఓట్లను ఓట్లను నిర్మూలించే ప్రక్రియ ఏ ప్రక్రియే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలు అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం అన్నారు.గురువారం భారత రాజ్యాంగం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఓటు హక్కు అను అంశంపై పిడిఎస్ యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాల్లో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల తొలగింపు కార్యక్రమం బీహార్ నుండి మొదలై నేడు 25 రాష్ట్రాలలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఇప్పటికే 13 కోట్లకు పైగా ఓట్లను తీసివేసిందని అన్నారు.రాజ్యాంగపరంగా ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో ఉండే ఓటు హక్కును సైతం మోడీ ప్రభుత్వం నిర్మూలిస్తున్నది అన్నారు. విదేశీయులు ఓటు హక్కు కలిగి ఉన్నారని వాటి తొలగింపు కోసమే సర్




ప్రక్రియ ఏర్పాటు చేశామని మోడీ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవాచరణలో బిజెపి ప్రభుత్వ అవినీతి ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలు పౌర సమాజం అశాంతి అసంతృప్తితో ఉన్నారని గ్రహించే మరొక మారు రాబోవు ఎన్నికల్లో గద్దెనెక్కిందుకు వ్యతిరేక ఓటు లేకుండా చేసుకుంటున్నదని ఆయన ఆరోపించారు.ఈ సదస్సు లో పిడిఎస్యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్, పూ ర్వ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజు, ఐ ఎ ఫ్ టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ లు మాట్లాడారు.ఈ సదస్సులో మహమ్మద్ ఖాన్ అఖిల్ సురేష్ రాజేష్ సాగర్ లతోపాటు 100 మందికి పైగా వి ద్యార్థులు పాల్గొన్నారు.

## జంక్షన్ అభివృద్ధికి స్వచ్ఛందంగా సహకరిస్తున్నా



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణంలోని నాలుగు కూడళ్ల అభివృద్ధిలో భాగంగా అంబేద్కర్ సెంటర్ జంక్షన్‌ను అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో, తనకు చెందిన భూమి, నిర్మాణానికి సంబంధించిన భూమి కోల్పోవలసి వస్తుందో దానికి స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ నష్టపరిహారం ఇప్పించాలని 4వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ కన్నం యుగేందర్ కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ముక్తేశ్వర లాడ్జిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యుగేందర్ మాట్లాడుతూ, నా పై పలు అపోహలు వ్యాప్తి చెందుతున్నందున వాస్తవాలను ప్రజలకు వివరించేందుకే ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసినట్లు స్థానిక కౌన్సిలర్ తెలిపారు. అంబేద్కర్ సెంటర్ జంక్షన్ అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పు చేయాల్సి ఉందని అధికారులు తనకు వివరించారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లి వాస్తవాలను వివరించేందుకు ఆయనను కలిసినట్లు చెప్పారు. అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరడంతో తాను కూడా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛందంగా సహకరించేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ సెంటర్‌లోని 12 గుంటలు, జయశంకర్ విగ్రహం సమీపంలోని మరో 12 గుంటల భూమికి సంబంధించి సింగరేణితో వివాదం కొనసాగుతోందన్నారు. తమకు సంబంధించిన భూమి పట్టా భూమి అని, 1988లో తాము కొనుగోలు చేసినట్లు తెలిపారు. సింగరేణి అక్విజిషన్ సమయంలో పరిహారం కోసం నగదు డిపాజిట్ చేసినప్పటికీ తాము ఆ డబ్బును స్వీకరించలేదని చెప్పారు. గత 35 సంవత్సరాలుగా హైకోర్టు, జిల్లా కోర్టుల్లో ఈ వ్యవహారంపై కేసులు కొనసాగుతున్నాయని వివరించారు. 2004లో అప్పటి గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకుని అంబేద్కర్ సెంటర్‌లో ఇల్లు నిర్మించుకున్నామని, అప్పటి నుంచి సంబంధిత పన్నులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రోడ్డు వెడల్పు, జంక్షన్ అభివృద్ధి నేపథ్యంలో తన ఇంటి కొంత భాగం తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తనకు ఆర్థికంగా, వ్యక్తిగతంగా నష్టం జరుగుతున్నప్పటికీ పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే కోరిన మేరకు స్వచ్ఛందంగా నిర్మాణాన్ని తొలగించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తానే స్వయంగా డ్రిల్ ఏర్పాటు చేసి, సిబ్బందిని పెట్టుకుని నిర్మాణాన్ని తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున తన నష్టాన్ని పూడ్చడానికి స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ నాకు నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా ప్రభుత్వం తో మాట్లాడి నాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## గౌడ సంఘం కమిటీ ఎన్నికలు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండలం లోని నెల్లుట్ల గ్రామంలో నూతన గౌడ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొయ్యడ రామచెట్టయ్య ఉపాధ్యక్షులుగా బత్తిని వేణు కార్యదర్శిగా కుర్రముల లక్ష్మీ నారాయణ డైరెక్టర్లుగా కొయ్యడ చంద్రం, వేముల వెంకన్న అంబాల సత్యనారాయణ, గణ గణ సత్యనారాయణ కోతి కృష్ణ రాగుల ఉప్పలయ్య కోయడ చంద్రయ్య బొమ్మెర సంపత్ ఎన్నికయ్యారు. అధ్యక్షులు కొయ్య రామ చేట్టయ్య మాట్లాడుతూ, నాపై నమ్మకంతో, పదవి బాధ్యతలు అప్పగించినందుకు, కుల బంధుమిత్రులకు రుణపడి ఉంటానని గౌడ కులస్తులకు వారు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికై నియంతరం పనిచేసే అభివృద్ధికి తోడ్పడుతానని వారు తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండలం లోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ టీవీ ముక్త్ కింద జనగామ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎంపీడీవో శివశంకర్ ఆధ్వర్యంలో సర్పంచ్ గాదపాక విష్ణుకు ప్రశంస పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో టిబి క్షయవాది యొక్క కేసు లు నమోదు లేకుండా గ్రామ ప్రజలు ఆరోగ్యం ఉన్నారన్నారు. ఆరోగ్య సిబ్బందికి ఆశ వర్కర్లకు ఏఎన్ఎంలు సహకరించినందుకు, గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** అంతర్ రాష్ట్ర సరిహద్దులోని కాళేశ్వరం పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సరిహద్దు ప్రాంతమైన కాళేశ్వరం పోలీస్ స్టేసన్‌ను గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, ఎస్ఐ,స్టేషన్ రైటర్,సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్ వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియలపై ఆరా తీసారు.పోలీస్ స్టేషన్ పరిధిలో తరుచుగా నమోదయ్యే నేరాలు,గ్రామాల పరిస్థితి,శాంతిభద్రతలు,స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి,బాధితులు,ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీట్లో ఉన్నవ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి వారి కదలికలు,కార్యకలాపాలపై నిరంతరం నిఘా పెట్టాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టి సేవలు అందించాలని ఈ సంధర్భంగా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్ఐ సురేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్ఎంజి ఇంటర్న్‌లకు సమానమైన స్టైఫండ్ అమలు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ :** విదేశాల్లో ఎంబిబిఎస్ పూర్తి చేసి ఎఫ్ఎంజి తప్పనిసరి లైసెన్సింగ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తెలంగాణ ప్రభుత్వ హాస్పటల్సలో ఇటర్న్‌షిప్ చేస్తున్న వారికి ఎన్ఎంసి ప్రకారం స్టైఫండ్ ఇవ్వాలని జనగామ ఏరియా హాస్పటల్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇతర దేశాల్లో ఇంటర్న్‌షిప్‌తో సమానంగా ఓపిడి వార్డులు, క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ విధులు నిర్వహిస్తున్నామన్నారు. స్టైఫండ్ సామనత్వం వర్తించే ఎన్ఎంసి మార్గదర్శకాలు, సంబంధిత ఉత్తర్వుల ప్రకారం నెలకు 29వేల 792 రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. కానీ ఐదే వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని దీని వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యపై సెప్టెంబర్ 23న డిఎంఈ తెలంగాణకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అనినప్పటికి సమస్య పరిష్కారం కాలేదని, దీనితో తాము శాంతియుతంగా నిబంధనలకు లోబడి నిరసన తెలిపామని, సమస్య పరిష్కారం కాకపోతే అక్టోబర్ 14న డిఎంఈ వద్ద శాంతియుత నిరసన చేపడతామన్నారు. డిఎంఈ ఆరోగ్య శాఖ తెలంగాణ ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతితో పాటు పలువురు ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై మండలంలోని హరిపిరాల, కర్కాల, చీకటాయపాలెం గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ గ్రా డ్యుయేట్ ఓటు నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. కార్యక్రమ ంలో హరిపిరాల గ్రామ సర్పంచ్ చెంచర్ల స్వాతిరాజు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్ కె.అంకూష్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ వెంకన్న, రాజలింగం, తండ కిష్టయ్య, నాయకులు గద్దల బిక్షపతి, వల్లపు లింగన్న, కె.వెంకన్న, రమేశ్, ఎర్రరాం మూర్తి, వెంకటేశ్, రమేశ్, లింగన్న పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తీగలవేణీ విద్యార్థులు

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 2న మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ సబ్‌జూనియార్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026 పొట్టిల్లో గూడూరు మండలం తీగలవేణీ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న జాటోత్ అమ్ములు దారావత్ దీపిక అథ్లెటిక్స్ పోటీలకు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీల్లో తమ ప్రతిభను నిరూపించుకున్న విద్యార్థులు ఈనెల 11 న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫారుఖ్ పీడీ రాణి సర్పంచ్ దారావత్ రాజు నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటిల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట

**ప్రజాపక్షం/గూడూరు :** న్యూఢిల్లిలో కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం వైపు ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మార్చ్ సందర్భంగా చోటుచేసుకున్న పోలీసుల చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటి (ఏఐసీసీ) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (టీపీసీసీ) పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు. మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా ఆదేశాలతో గూడూరులో ఆందోళన చేపట్టిరు. గూడూరు గ్రామ సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి నాయకులు చిట్టె వెంకన్న బీరం శ్రీపాల్‌రెడ్డి పుర్ణచందర్ రసూల్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గోన్నారు

## గోపా జిల్లా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/తొర్రూరు :** మహబూబాబాద్ గోపా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ రాష్ట్ర గోపా అధ్యక్షులు బండి సాయన్నగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగొని రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లా గోపా జిల్లా అధ్యక్షుడిగా వడ్లకొండ సుభాష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, కోశాధికారిగా కంకటి ముక్తీశ్వర్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీని రాష్ట్ర నాయకులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని రానున్న కాలంలో రాజకీయ శక్తిగా ఎదిగి రాజ్యాధికారం దిశగా సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుభాష్ గౌడ్, తాళ్లపల్లి రమేశ్‌గౌడ్‌లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలోని ఎక్కడైనా గౌడ కులస్తులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ముందు వరుసలో ఉంటామన్నారు. విద్యను ప్రోత్సహించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు చీకటి శ్రీనివాస్‌గౌడ్, ముత్తం వెంకన్నగౌడ్, మాచర్ల రమేశ్, రవీందర్, వెంకన్న, దూలం శ్రీనివాస్, శామకూరి ఐలయ్య, నాగరాజు, రావుల యాదగిరి, దేశగాని కుమార్, మహేందర్, అశోక్, శేఖర్, వెంకన్న, పులి ముత్తిలింగం, నర్సయ్య, శోభన్‌బాబు, రామూర్తి, రమేశ్, తండ ప్రభాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకుల రాస్తారోకో



**ప్రజాపక్షం/తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాహుల్‌గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేశ్‌లు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్) పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం దేశ వ్యాప్తంగా 13కోట్లకు పైగా ఓటర్లను తొలగించి ఓటు చోరీకి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆందోళన చేస్తుంటే పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి తొత్తుగా పని చేస్తున్నారని అన్నారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో వందలాది మంది ఎంపీలతో కలిసి మార్చ్ నిర్వహించగా భారీగా పోలీసులను మోహరించి రాహుల్‌గాంధీని రెండుసార్లు అరెస్టు చేయడం సరికాదన్నారు. బీజేపీకి వత్తాసు పలుకుతున్న జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, చెవిటి సధాకర్, జక్కుల రాంరెడ్డి, జాటోతు రవినాయక్, బచ్చలి లక్ష్మ ణ్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, కర్ర అశోక్‌రెడ్డి, లక్ష్మ ణ్‌రావు, నల్లపు రాజు, సురేందర్, మనోహర్, గూడెల్లి వెంకన్న, రాఘవులు, చిదిరాల రవి, ఎనగందుల శ్రీనివాస్, బిజ్జాల అనిల్, ఎర్ర మల్లారెడ్డి, మంగళపల్లి స్వామి, భరత్, మధు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల రిజిస్ట్రేషన్‌పై స్పష్టతేది?

**ప్రజాపక్షం/నెక్కొండ :** మండలంలోని పలు సోషల్ మీడియా గ్రూపుల్లో నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్‌కు సం బంధించి ఓ సమాచారం విస్తృతంగా చక్కర్లు కొడుతోంది. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలతో ఫామ్ పూర్తి చేసి, స్టడీ సర్టిఫికెట్లతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమర్పించాల ని అందులో పేర్కొన్నారు. ఫామ్‌లో పేరు, తల్లిదండ్రుల వి వరాలు, కులం, విద్యార్హతలు, పుట్టిన తేదీ, మొబైల్, ఆ ధా ర్ తదితర వివరాలను నమోదు చేయాలని సూచించా రు. అయితే ఈ రిజిస్ట్రేషన్ ఏ పథకం కోసం..ఏ ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో...దరఖాస్తుల గడువు ఎంత..రిజిస్ట్రేషన్ అనంతరం ప్రయోజనం ఏమిటి అన్న విషయాలపై మాత్రం స్పష్టత లేకపోవడంతో యువతలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో వివరాలు సేకరిస్తున్నట్లు స మాచారం ఉన్నప్పటికి, దీనిపై అధికారిక ప్రకటన లేదా స్ప ష్టమైన మార్గదర్శకాలు వెలువడ్డాయా అన్నది తెలియాల్సి ఉంది.దీనితో సోషల్ మీడియాలో వస్తున్న సమాచారాన్ని చూసి ఫామ్‌లు సమర్పించే ముందు సంబంధిత గ్రామ ప ంచాయతీ కార్యదర్శి లేదా అధికారులను సంప్రదించాలని పలువురు సూచిస్తున్నారు.నిరుద్యోగుల వివరాల సేకరణ కు అసలు ఉద్దేశ్యం ఏమిటో అధికారులు స్పష్టం చేస్తే యు వతలో నెలకొన్న అయోమయానికి తెరపడే అవకాశం ఉంది.

## మున్సిపల్ కమిషనర్‌పై విచారణ జరిపించాలి



**ప్రజాపక్షం/ములుగు :** మున్సిపల్ కమిషనర్ ఆర్థిక, పరిపాలనా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఆయనపై తక్షణ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై కమిషనర్‌ను కౌన్సిలర్లు నిలదీశారు. రూ. లక్షకు పైబడిన పనులకు టెండర్లు నిర్వహించాల్సి ఉండగా రూ.11లక్షల నుండి రూ.12లక్షల విలువైన పనులను నర్సంపేటకు చెందిన విశ్వం సౌండ్‌కు నామినేషన్ పద్ధతిలో అప్పగించారని ఆరోపించారు. కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఇటీవల పలు పనులు చేపట్టారని, నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిని అనుసరించాలని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ, దసరా, వినాయక చవితి ఏర్పాట్లకు రూ.5..6 లక్షలు సరిపోతాయని, అయితే రూ.12లక్షలకు పైగా బడ్జెట్ చూపించడంపై అనుమానాలు ఉన్నాయని కౌన్సిలర్లు తెలిపారు. దాదాపు రూ.6.30లక్షల నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. మున్సిపాలిటీలో ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని, వీధిదీపాల మరమ్మత్తులు వాహనాల డిజిల్, జేసిబి నిర్వహణ వంటి కనీస అవసరాలకు నిధులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సిబ్బందికి తొమ్మిది నెలలుగా జీతాలు చెల్లించలేదని ఆరోపించారు. పట్టణంలోని డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు రోడ్లపై గ్రావెల్ లేక వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజా నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం, ఉండేలా కమిషనర్‌పై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు.

## సీతానగరం ఆశ్రమ పాఠశాలలో డిడి ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/గూడూరు :** హబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని సీతానాగరం గ్రామంలో ఉన్న ఆశ్రమ పాఠశాలను జిల్లా డిప్యూటి డైరెక్టర్ దేశిరామ్ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన వసతులు నిర్వహణ తీరును పరిశీలించారు. తనిఖీలో బాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ1 పరీక్షలను పరిశీలించి విద్యార్థుల పరీక్ష రాసే విదానాన్ని వారి విద్యా ప్రగతిని గమనించారు. అనంతరం పాఠశాలలోని పలు రిజిస్టర్లను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు పట్టిక విద్యార్థుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మాణంలో ఉన్నత తరగతి గదులను పరిశీలించిన డిప్యూటి డైరెక్టర్ దేశిరరామ్ నాయక్ నిర్మాణ పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈతనిఖీలో కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనువాస్ వార్డెన్ బంగారం నాగేశ్వరరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## గూడూరు ఎక్స్టర్నల్ ఎవల్యూయేషన్ కేంద్రాన్ని పరిశీలించిన డీఈఓ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మడంలంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో కొనసాగుతన్న ఎక్స్టర్నల్ ఎవల్యూమేషన్ కేంద్రాన్ని జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు గురువారం పరిశీలించారు.మూల్యాంకన ప్రక్రియను పకడ్బందీగా నిష్పక్షపాతంగా నిర్వహించేలా కేంద్రంలోని ఏర్పాట్లును ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరీక్షలు మూల్యాంకనానికి సంబంధించిన రికార్డులు విద్యార్థుల హాజరు మూల్యాంకన విధానం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. మూల్యాంకన సమమయంలో నిబంధనలు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థుల ప్రతిభను సరైన రీతీలో అంచనా వేసేలా మూల్యాంకన ప్రక్రియ సమర్థవంతంగా కొనసాగించాలని పేర్కొన్నారు.అలాగే కేంద్రనంలో తాగునీరు పారిశుధ్యం ఇతర మౌలిక వసతులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ అంశాలపై సంబంధిత ఆదారాలతో జిల్లా అధికారులకు వివరణ సమర్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జి ఆడెపు సుజాత అనిల్‌కుమార్ డిఎస్ఓ అప్పారావు సీఆర్పి శోభన్‌రెడ్డి ఎక్స్టర్నల్ ఎవల్యూయేషన్ ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసన ధర్నా

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల కేంద్రం లోని గురువారం అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఢిల్లీ లో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు తో పాటు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలందరూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని సందర్శించి ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ జ్ఞానేశ్ కుమార్ కు సర్ కార్యక్రమం పై నివేదిక ఇవ్వడానికి శాంతియుత నిరసనగా బయలుదేరినటువంటి సందర్భంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం పోలీసులను ఉసుగొలిపి లాఠీ చార్జి చేయిస్తూ రాహుల్ గాంధీ ని ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అదే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉన్నదని సందర్భంగా తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కొమరం బాలన్న గాదె శ్రవణ్ కుమార్ పాయం అనిత ఎడ్ల నరేష్ ఆదినారాయణ, నిర్మల మూగల చంటి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మాసిరెడ్డి, వెంకటరెడ్డి, కారుపోతుల నరసయ్య, కాటబోయిన నరసింహారావ్లు, రాంబాబు, హరికృష్ణ,రంజిత్, చింత చంద్రావతి, శానం సత్యనారాయణ, జంగం భానుచందర్, దుర్గం శివప్రసాద్, అన్నాల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుపీఠంలో ఘనంగా ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గూడురులోని శ్రీగురుపీఠంలో గురువారం శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం గురుపరంపర దేవాలయం, వంచవటి సాయిబాబా దేవాలయంలో ఉదయం అభిషేకం, అర్చన, దివ్య మంగళహారతి నిర్వహించారు. మద్యాహ్నం 12 గంటలకు శ్రీసద్గురు సాయిమద్యాహ్న హారతి అనంతరం శ్రీసాయి సత్సంగ్ నిర్వహించారు. మద్యాహ్నం 2గంటలకు చిన్నగొట్టిముక్కకు చెందిన కాంతారావు, వారి కుటుంబీకులు భక్తులకు అన్నప్రసాదం చేశారు. ఆలయ ట్రస్టు ఛైర్మన్ పెద్దగొని శివకుమార్‌గౌడ్, వారి సతీమణి రమాదేవి, సర్పంచ్ బేగరి నర్సయ్య, ట్రస్టు సభ్యులు జిన్నారం సూర్యంకుమార్ గౌడ్, న్యాయవాది శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి, రాజ్యం భిక్షపతి, ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మద్యం సేవించిన వ్యక్తులపై కేసు

**ప్రజాపక్షం / నిజాంపేట్ :** పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజేష్ హెచ్చరించారు. నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో గల పాఠశాల సమీపంలో మద్యం తాగుటకు అనుమతిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా పాఠశాల ఆవరణలో సిగరెట్లు, మద్యం అమ్మిన విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## మెదక్ లో బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం / మెదక్ :** మెదక్ పట్టణంలోని బంగ్లా చెరువు వద్ద బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. చెరువు వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, కోఆప్షన్ సభ్యులు తాహెర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు



**ప్రజా పక్షం/ రేగోడు:** మండల కేంద్రంలోని ఆర్ ఇటిక్యాల గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించారు అనంతరం సర్పంచ్ అపర్ణ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వేముల హనుమయ్య పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ వినోద్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలంలోని రామాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సతకూరి సాయినాథ్‌ను నియమించిన సందర్భంగా బుధవారం మనోహరాబాద్‌లోని శుభం గార్డెన్స్‌లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి చిట్కుల మహిపాల్ రెడ్డితో పాటు పిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయినాథ్‌కు నాయకులు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి చొరవ చూపాలని నాయకులు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో కాంగ్రెస్‌కు మరింత బలమైన పునాది వేయాలని సాయినాథ్‌కు సూచించారు. ఈ సందర్భంగా



నూతన అధ్యక్షుడు సతకూరి సాయినాథ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ నాయకులు, కార్యకర్తల సూచనలు, సహకారంతో రామాయపల్లిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ, మండల మైనారిటీ అధ్యక్షుడు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాడేప మహేందర్, మండల ఎస్సీ సెల్ చైర్మన్ మేడ్చల్ రామస్వామి, ఉమ్మడి మండలాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్కుల వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంతోష్ పంతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంక్ ఫుడ్ కు గుడ్ బాయ్... పోషకాహారానికి వెల్కమ్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** జంక్‌ఫుడ్‌కు గుడ్‌బై, పోషకాహారానికి వెల్‌కమ్ అంటూ విద్యార్థులు సందేశమిచ్చారు. తక్కువ ఖర్చుతో లభించే స్థానిక ఆహార పదార్థాలతోనే శరీరానికి అవసరమైన పోషకాలను అందించవచ్చని చాటిచెప్పారు. ఈ సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లేందుకు పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన పోషకాహార మేళా ఆకట్టుకుంది. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 25 స్టాళ్లలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పోషక వంటకాలను ప్రదర్శించారు. స్థానిక సర్పంచ్ పావని నరేందర్‌గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కేవలం ఆకలి తీర్చుకోవడమే కాకుండా శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. పోషణ మాసం ముగింపుసందర్భంగా కూరగాయలతో బతుకమ్మ, బోనం ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ హేమ భార్గవి, సిడిపిఓ వెంకటరమణ, సిడబ్ల్యూసి సభ్యుడు కె.ఉప్పలయ్య, డిసిపిఓ నాగరాజు, ప్రిన్సిపల్ నరసింహులు, పాపన్నపేట సూపర్‌వైజర్లు, పోషణ మాసం కార్యక్రమ ఇంచార్జి జి.శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని స్టేషన్ పరిపాలన వ్యవహారాలు, రికార్డుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేసుల రిజిష్టర్లు, క్రైం రికార్డులు, ముద్దాయిల రిమాండ్ ఫైళ్లను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది విధి నిర్వహణ, వర్టికల్స్ అమలు, రిసెప్షన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సర కాలంలో కోర్టులలో మూడు కేసుల్లో జీవితకాల శిక్షపడేలా తీర్పులు వచ్చేలా చేసిన ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలపై అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం గంజాయి, అక్రమ మద్యం, జూదం వంటి చట్టవ్య




తిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల అవగాహన కల్పించాలని, బాధితులు వెంటనే 1930కు కాల్‌చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరాజాగౌడ్, ఎస్‌బి సీఐ సందీప్‌రెడ్డి, ఎస్సై మదుకర్‌రెడ్డి, ఏఎస్ఐ భారతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచులు అందుబాటులో ఉండి సేవలు అందించాలి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గ్రామాల్లో సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ల ఫోరమ్ ఎన్నికలు జరగగా, అధ్యక్షుడిగా రంగంపేట్ సర్పంచ్ నడిగోప్పుల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ధర్మారెడ్డి పల్లి సర్పంచ్ కాసమొల్ల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ లు వారిని శాలువాతో సత్కారించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని అన్నారు. పేదల సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధి, రైతులు, పేదలు, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు బంధు, రైతు బీమా, పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, పల్లె ప్రగతి, వైకుంఠ దామాలు, డంప్ యార్డు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రలకు ఆదర్శంగా కేసీఆర్ నిలిపారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారం, రైతులకు నాణ్యమైన విద్యుత్, సంక్షేమ పథకాల అమలు, 420 హామీలపై ప్రజల్లో నైరాశ్యం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రజల గొంతుకగా ఫోరమ్ పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీకి మంచి పేరు తెచ్చి పెట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, నేతలు బ్యాగారి ప్రభాకర్, జ్యోతి స్వామి, పిట్ల లావణ్య రమేష్, ఫహీమ్, మమత శ్రీనివాస్ రెడ్డి, కల్పన బాలస్వామి, చెలిమేటి వెంకటలక్ష్మి, నాగమణి నర్సింలు, రమేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఉపాధ్యాయుడు నర్సింలు ఎంపిక...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు బండి నర్సింలు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఆయన ఎంపిక సాధించారు. అదేవిధంగా వెయిట్ లిఫ్టింగ్ విభాగంలోనూ తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి పోటీలకు బండి నర్సింలు ఎంపిక కావడం విశేషం. ఒకే సమయంలో రెండు క్రీడా విభాగాల్లో జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సహచరులు హర్షం వ్యక్తం చేశారు.క్రీడలతో పాటు విధి నిర్వహణలోనూ రాణిస్తున్న బండి నర్సింలును పలువురు అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## సంతృప్త పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ అనిత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, తల్లులు తమ రోజువారీ ఆహారంలో పోషకాలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సరియైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లీ బిడ్డలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని, చిరుధాన్యాల వినియోగం శరీరానికి ఎంతగానో మేలు చేస్తుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా పలు రకాల పోషకాహార పదార్థాలు, చిరుధాన్యాలు మరియు పప్పు దినుసులతో ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, స్థానిక తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలోని గజేంద్రుల ఇస్తారి, నిమ్మల తిరుపతిరావు పొలాల వద్ద ఉన్న 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి అందులోని ఆయిల్‌ను చోరి చేశారు. ఇప్పటికే తమ పొలాలు విద్యుత్ కోతలతో ఎండుముఖం పడుతుంటే మరోవైపు దొంగలు రెచ్చిపోయి ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరి చేయడంపై తమ పొలాల పరిస్థితి ఏం కావాలని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## చికిత్స పొందుతూ గృహిణి మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయలు అయి ఆసుపత్రి లో చికిత్స పొందుతు ఓ మహిళా మృతి చెందిన సంఘటన నాగ్సాన్ పల్లి లో గురువారం చోటుచేసుకుంది. పాపన్నపేట పోలీసులు, కూటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన చెల్మెట్టి ఎల్లమ్మ (36) వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం మెదక్ పట్టణానికి వెళ్లి తిరిగి స్వగ్రామమైన నాగ్సాన్ పల్లి కి వచ్చేందుకు ఏడుపాయల కమాన్ వద్ద రాత్రి సమయం లో వేచి ఉన్న సమయం లో ఏడుపాయల నుండి కమాన్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలు కావడం తో స్థానికులు వెంటనే క్షతగాత్రు రాలైన ఎల్లమ్మ ను మెదక్ ప్రయివేట్ ఆసుపత్రి కి తరలించగా పరీక్షించిన డాక్టర్లు పరిస్థితి విషమించడం తో భాగ్యనగరం లోని ప్రయివేటు ఆసుపత్రి కి తరలించగా గత మూడు రోజులు గా చికిత్స పొందుతు గురువారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతురాలు కుటింబికులు పాపన్నపేట పోలీసులకు పిర్యాదు చేయడం తో పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి భర్త బీరప్ప, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.

# యాసంగిలో వరి సాగును తగ్గించాలి



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** యాసంగిలో వరి సాగును తగ్గించి నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ రైతులకు సూచించారు. వర్షపాతం తగ్గే అవకాశం, భూగర్భజలాల మట్టం పడిపోతున్న నేపథ్యంలో తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలని తెలిపారు.వరి బదులు జొన్న, మొక్కజొన్న, కుసుమ, చిరుధాన్యాలు, ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. రైతులు ముందుగానే తమకు అవసరమైన విత్తనాల వివరాలు తెలియజేస్తే అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు వినీత్‌కుమార్, అఖిల్, రైతులు పాల్గొన్నారు.

# పంట ఎండుతుంది కరెంట్ ఇవ్వండి సారు.!



**ప్రజాపక్షం / నిజాంపేట్ :** చేతికొచ్చిన పంట ఎండ తీవ్రతకు తట్టుకోలేక పూర్తిగా ఎండిపోతుందని, దీనికి తోడు కరెంటు అంతరాయంతో నీరు మడులు పారడం లేదని, కిష్టయ్య నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంపేట మండలం కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు 5 ఎకరాల వ్యవసాయ భూములు వరి పంట సాగు చేస్తున్నారు. అలాగే గ్రామంలో శ్రీనివాస్ రెండెకరాలు రమేష్ మూడెకరాలు దేవుజా మూడు ఎకరాలు, బొమ్మ ఎల్లం రెండెకరాలు ఇలా గ్రామంలో అనేక మంది రైతులకు కూడా వరి పంటలు కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో వారు వేసిన వరి పంట పూర్తిగా ఎండుముఖం పట్టింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట దక్కుతుందో లేదోనని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టు సిగ్గు చేటు

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** బీజేపి మోదీ అమిత్ షా చేతిలో కీలు బొమ్మ కేంద్ర ఎన్నికల కమీషన్ జ్ఞానేశ్వర్ కుమాత్ రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టు వారిపై దాడి సిగ్గుచేటు నిరసనగా ధర్నా కొల్కుర్ నరసింహ రెడ్డి, అద్యక్షులు సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయుసి పటాన్‌చెరు పట్టణ కమిటీ విమర్శించారు. ఏఐటియుసి ,పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ పై మోదీ అమితషా ఢీల్లి పోలీసులను ఉసి గొల్పి దాడులకు పాల్పడుతున్న సందర్భంగా బ్లాక్ డే పాటిస్తూ స్థానిక బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారి పైన దర్న నిరసన కార్యక్రమంలో నిర్వహించామని సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయేసి పటాన్చెరు కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు కొల్కురి నరసింహ రెడ్డి, అన్నారు. మాట్లాడుతూ దేశంలో 13 కోట్ల ఓట్లను నిర్ధాక్ష్యణంగా తొలగించి తెలంగాణ రాష్ట్రంలో సుమారు. 70 లక్షల ఓట్లను తొలగించేందుకు ఎన్ఐఆర్ పేరుతో పారం 7తో ఓట్లు తొలగించే కార్యక్రమాన్ని ముఖ్య ఎన్నికల అధికారి పూనుకున్నారని ఇది అత్యంత దుర్మార్గం అని అన్నారు. దర్నా నిరనన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజావ రెడ్డి, మాజీ పిసిసి కార్యదర్శి మతీన్, పట్టణ కాంగ్రెస్, పార్టీ ఉపాద్యక్షులు యువరాజ్, రవి ,శ్రీనివాస్, మహేష్, ఐఎస్‌టీసి నాయకులు రతన్, పవన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ రోడ్డుపై ట్రాఫిక్ ఆంక్షలు..ఉల్లంఘిస్తే చర్యలు...




**ప్రజాపక్షం/ సిద్దిపేటః** బతుకమ్మ,దసరా పండుగల నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలోని సుభాష్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ట్రాఫిక్ ఎసిపి ఎం. సుమన్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ,దసరా పండుగలకు సిద్దిపేట పట్టణానికి షాపింగ్‌కు వచ్చే ప్రజలతో రద్దీ పెరిగే అవకాశం ఉందని,దానితో పట్టణంలోని సుభాస్‌రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తె అవకాశం ఉందని,పండుగలు పూర్తయ్యే వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుభాష్ రోడ్డులో ఆటోలు,కార్లు,ఇతర నాలుగు చక్రాల వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించారు. వ్యాపారులు తమ దుకాణాల ముందు వాహనాల పార్కింగ్‌కు అవకాశం లేకుండా చూడాలని సూచించారు. షాపింగ్‌కు వచ్చే ప్రజలు తమ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపి,అక్కడి నుంచి దుకాణాలకు వెళ్లాలని కోరారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల వేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఎసిపి విజ్ఞప్తి చేశారు.

# బిజెపి నాయకులు మహిళలపై దాడులు సరికాదు

* సిద్దిపేటలో ఎన్ఎస్‌యుఐ రాస్తారోకో

* రోడ్డుపై బైఠాయింపు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** బేటి పడావో బేటి బచావో అనే నినాదాలు చెప్పే బీజేపీ నాయకులు.. కాంగ్రెస్ మహిళలపై దాడులకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రాచకొండ ప్రశ్నించారు. మహిళా నాయకులపై బీజేపీ కార్యకర్తలు దాడికి ప్రయంత్నించినందుకు నిరసనగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం ఎన్ ఎస్ యు ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిగ్గులేకుండా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఇద్దరు మహిళా కార్యకర్తలపై దాడికి ప్రయత్నించి.. తాము కాంగ్రెస్ వాళ్లను తరిమి కొట్టం అని చెప్పడం సిగ్గుచేటన్నారు. తాము అనుకుంటే బిజెపి నాయకులను రోడ్లమీద తిరుగనివ్వమన్నారు. బిజెడి రాష్ట్ర నాయకత్వం, జిల్లా అధ్యక్షులు మూకుమ్మడిగా యావత్ తెలంగాణ రాష్ట్ర మహిళలందరికి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి , ఏఎంసీ వైస్ చైర్మెన్‌లు బుస్సా వంశీ, పవన్, రాష్ట్ర కార్యదర్శి సనా, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రజినీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా భూముల నుండి ఉపకాల్వలు వద్దు, 4 వరుసల రోడ్డుతో విలువైన భూములను నష్టపోయాం

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** గౌరవెల్లి ప్రాజెక్టు నుండి రైతులకు వ్యవసాయ సాగు కు ఆందించే ఉపకాల్వల సర్వేను గురువారం హుస్నాబాద్ పట్టణ సమీపంలోని రైతులు ఆడ్డుకుని మాభూములను కాల్వలకు ఇవ్వబోమని సర్వే ఆధికారులను వెనక్కి పంపించారు. గురువారం హుస్నాబాద్ పట్టణ సమీపంలోని సబ్‌స్టేషన్ సమీపంలోని రెవెన్యూ ఆధికారులు కాల్వకోసం సర్వే చేస్తుండగా రైతులు మర్యాల రాజిరెడ్డి, బూరుగు కిష్టస్వామి, రాంరెడ్డి మర్యాల, ఆరుణ ఆన్మిరెడ్డితో పాటు కొంత మంది రైతులు సర్వేను ఆడ్డుకుని పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి కొత్తపెల్లి వరకు ఏర్పాటు చేస్తున్న నాలుగు వరుసల రోడ్డు వల్ల మా విలువైన భూములను నష్టపోయామని మరో మారు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా వ్యవసాయానికి సాగు ఆందిస్తుమని మా భూములను తీసుకుంటే మా పరిస్థితి ఏమిటని వారు ఆధికారులను నిలదీశారు. 2008లో ఈ కాల్వలు ఆలైన్‌మెంటు ఆయిందని ఆధికారులు రైతుల దృష్టికి తెచ్చారు. ఆధికారం ఉందని పోలీసులు, ఆధికార యంత్రాంగం తో వచ్చి మమ్ములను ఇబ్బందులకు గురి చెయవద్దని ఆధికారులను వెడుకున్నారు. కొత్తపెల్లికి ఇంత పెద్ద రోడ్డు ఎందుకని ఇది ఏమైన జాతీయ రహదార ఇక్కడ నుండి బాంబాయి, ఢీల్లికి ఏమైన రవాణ జరుగుతుందా మంత్రి గారు రైతులను నష్టపెడితే ఏమి వస్తుందని ప్రశ్నించారు. 2008 హుస్నాబాద్ గ్రామ పంచాయితీ నేడు మున్సిపల్ ఆయిందని వాటి ధరలు పెరిగాయి మరి మా భూములు కొల్పోతే మేము ఎక్కడ కొనుక్కోవాలని ఆధికారులను నిలదీశారు. వాటికి ఆనుగుణంగా మాకు భూ పరిహారం ఇస్తే ఆలోచిస్తామని ఆన్నారు. పట్టణం కు సమీపంలో ఉన్న భూములను కాకుండ వేరే నుండి సర్వే చేసుకోవాలని ఆధికారులకు విన్నవించి సర్వేను ఆడ్డుకుని పంపించారు.. రైతులు ససేమీరా సర్వేను ఆడుద్కునడంతో ఆధికారులు వెళ్లిపోయారు.

# చిన్నారి సువిక్ష నందనకు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్



**ప్రజాపక్షం/టేక్మాల్ :** చిన్నారి లింగంపల్లి సువిక్ష నందన అత్యంత పిన్న వయసులోనే అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పింది. కేవలం 2 నెలల 13 రోజుల వయసులోనే సహాయం తో నిటారుగా ఉన్న స్థితిలో తలను పైకి ఎత్తడం, ఇరువైపులా సులువుగా తిప్పడం వంటి ప్రత్యేక శారీరక సామర్థ్యాన్ని ప్రదర్శించినందుకు గాను ప్రతిష్టాత్మక బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ సువిక్ష నందన ప్రతిభను గుర్తించింది. ఈ సందర్భంగా సువిక్ష నందనకు వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, రికార్డ్ హోల్డర్ గుర్తింపు పత్రం, మెడల్ మరియు ప్రత్యేక అవార్డును ప్రదానం చేశారు.

**వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారులుగా తల్లిదండ్రులు**

సువిక్ష నందన తల్లిదండ్రులైన లింగంపల్లి రజిత, జనార్ధన్‌లు ఇద్దరూ తెలంగాణ వ్యవసాయ శాఖలో వ్యవసాయ విస్తరణ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి రజిత మండలం ఎలకుర్తి క్లస్టర్ అధికారిగా, తండ్రి జనార్ధన్ నార్సింగి మండలం జప్తిశివనూరు క్లస్టర్ అధికారిగా పనిచేస్తున్నారు. వీరి స్వగ్రామం పాపన్నపేట మండలం చీకోడ్ అయినప్పటికీ, ఉద్యోగ రీత్యా ప్రస్తుతం మండల కేంద్రమైన నివాసముంటున్నారు. విధినిర్వహణలో నిమగ్నమై ఉంటూనే, పాప శారీరక ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఈ ఘనత సాధించేలా ప్రోత్సహించారు.

**అమ్మ రజిత మాటల్లో**

ప్రతిరోజూ మా పాపకు కేవలం ఒక్క నిమిషం పాటు బోర్లా పడుకునేలా చిన్న వ్యాయామం చేయించేవాళ్లం. ఇలా నిత్యం ప్రాక్టీస్ చేయించడం వల్ల మా పాప ఇంత గొప్ప రికార్డు సాధిస్తుందని అసలు ఊహించలేదు. సువిక్ష నందన ప్రపంచ రికార్డు సాధించడం చూస్తుంటే ఒక తల్లిగా నా ఆనందానికి అవధులు లేవు. ఇది మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. తల్లిదండ్రులంతా తమ పిల్లలు మేల్కొని ఉన్న సమయంలో పెద్దల పర్యవేక్షణలో తగిన విధంగా కొద్దిసేపు టమ్మీ టైమ్ చేయించాలి. చిన్న చిన్న ప్రయత్నాలే పిల్లల ఎదుగుదలలో గొప్ప మలుపులు అవుతాయి అని తల్లి రజిత పేర్కొన్నారు.

**కుటుంబ సభ్యుల హర్షం :** సువిక్ష సాధించిన విజయం పట్ల తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మహిళల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** మహిళలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని శ్రీకర హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ క్రాంతి ప్రియ సూచించారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళల్లో నెలసరి సమస్యలు, అధిక రక్తస్రావం, కడుపునొప్పి, తెల్లబట్ట, ఇన్ఫెక్షన్లు, పీసీఓఎస్, ఫైబ్రాయిడ్స్ వంటి గైనిక్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు. యువతుల్లో పిసిఒఎస్ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. అధిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు సమస్యలను మరింత పెంచే అవకాశం ఉందన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, తగినంత నిద్రపోవడం అవసరమని తెలిపారు. నెలసరి క్రమం తప్పడం, అసాధారణంగా అధిక రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఇలాంటి సమస్యలు కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా గైనకాలజిస్ట్‌ను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అలాగే గర్భధారణకు ముందు వైద్యుల సలహా తీసుకోవడం, గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని, చిన్న సమస్యగా భావించకుండా సకాలంలో చికిత్స పొందాలని సూచించారు.

# కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/చేర్యాల :** స్పెషల్ ఇంటన్సివ్ రివిజన్ (సర్) పేరుతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను హేతుబద్ధత లేకుండా సవరించడం, పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటోందని ఆరోపిస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించిన రాహుల్‌గ్ధా, ప్రియాంక గాంధీ వాద్రా, ఇండియా కూటమి ఎంపీలపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ ఏఐసిసి పిలుపు మేరకు చేర్యాల పట్టణ, మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు మంజె మల్లేశం ముదిరాజ్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంపై తీరుపై మండిపడ్డారు. దేశంలో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కల్పించాల్సిన ఎన్నికల కమిషన్‌నే కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించుకుంటోందని వారు ఆరోపించారు. సర్ పేరుతో కోట్లాది మంది ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించే ప్రయత్నం జరుగుతోందని, ఇది ఓటు హక్కుపై నేరుగా దాడి చేయడమేనని వారు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత కీలకమైన హక్కు ఓటు హక్కు అని, ఆ హక్కును ఎటువంటి కారణం లేకుండా హరించే అధికారం ఎవరికీ లేదని నేతలు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే, ఎన్నికల్లో ప్రజల తీర్పు ప్రతిబింబించే అవకాశం ఉండదని అన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారనే ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ, యువజన నాయకులు తదితరులు పాల్గోంన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు అంబటి రాజు గౌడ్

**ప్రజాపక్షం/సిద్దిపేటః** సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లికి చెందిన అంబటి రాజుగౌడ్ 2027 ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కు జావెలిన్ త్రో విభాగం లో ఎంపికయ్యారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ జింఖానా స్టేడియంలో జరిగిన స్టేట్ లెవెల్ సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లో జావెలిన్ త్రో విభాగంలో మొదటి స్థానం సాధించారు. వ్యవసాయ శాఖలో వ్యవసాయ విస్తరణ శాఖ అధికారిగా ఉద్యోగంలో ఉన్న రాజు గౌడ్ ప్రస్తుతం మెదక్ ఎంపి రఘునందన్ రావు వద్ద ప్రభుత్వ పిఎగా పని చేస్తున్నాడు.

# కల్లు గీత కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



ప్రజాపక్షం /కొండాపూర్ : కల్లు గీత కార్మిక సంఘం వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 14న హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో నిర్వహించనున్న రాష్ట్ర సదుస్సు ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అద్యక్షులు ఆశన్న గౌడ్ పిలుపు నిచ్చారు. గురువారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో జిల్లా కమిటీ సమావేశం అనంతరం సదస్సు కరపత్రాన్ని అవిష్కరిచారు. ఈసందర్భంగా ఆశన్న గౌడ్ ప్రదాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు నిండిన గీతకార్మికులకు ఏలాంటి షరత్తులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని వృతి చేసే వారికి కంఠమయ్య రక్షణ కవచాలు, అందించాలని కోరారు. పెన్షన్‌ను రూ. 4వేలకు ,ఎక్స్‌గ్రేషియాను రూ. 10లక్షలకు పెంచాలని వృత్తిలో ఆధునీకరణ చేపట్టాలని సోసైటీ లకు భూమి కేటాయించాలని నీరా తాటి ఉత్పత్తుల ప్రాజెక్టుకు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు సమస్యలను వృతి ఆదునీకరణపై చర్చించి భవిష్యత్ కార్యచరణ, రూపొందిచేందుకు నిర్వహించే రాష్ట్ర సదస్సుకు గీత కార్మికులు ,సోసైటీ అద్యక్షులు,టీఎస్‌టీ బాద్యులు శ్రేయాబిలేషులు, అదిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాద్యక్షులు , అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, ప్రదాన కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, కమిటీ సభ్యులు రామగౌడ్, సంగారెడ్డి, మండల ఉపాద్యక్షులు కృష్ణ గౌడ్ నాయకులు శేఖర్ గౌడ్, నవీన్, గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్య

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




ప్రజాపక్షం/మెదక్: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు, అవసరమైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం మెదక్‌లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్‌లో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన ఉపకరణాలతో పాటు ప్రయాణ, పఠన, సహాయక భత్యాలు అందిస్తోందన్నారు. జిల్లాలోని 21 భవిత కేంద్రాల్లో 194 మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. భవిత కేంద్రాలకు రాలేని 63 మంది పిల్లలకు ఇంటి వద్దే విద్య అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 46 మంది పిల్లలను సాధారణ పాఠశాలల్లోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల ఓర్పుతో వ్యవహరిస్తూ, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, విద్యాశాఖ అధికారులు, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం /సంగారెడ్డి : పెండింగ్ పనులు పూర్తి చేయాలి , రైతుల కరెంట్ సమస్య పరిష్కరించాలని, తాగునీటికి ప్రాధ్యాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే చింతాప్రబాకర్ కలెక్టర్‌ను కలిసారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు ప్రజలు ఎదుర్కొటున్న సమస్యల ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే బేటీ ఆయ్యారు. ఈసందర్భంగా నియోజకవర్గం లోని పట్టణాలు వివిధ మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు , మౌళిక వసతుల అవపరాలపై కలెక్టర్ తో విస్తృత్తంగా చర్చించారు.

**రైతుల కరెంట్ సమస్యపై ప్రత్యేకంగా ప్రస్తావన**

విద్యుత్ కోతల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కనీసం 6 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందకపోవడంతో రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా త్వరితగతిన పరష్కరించాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. రైతుల కరెంట్ సమస్యలపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాగునీటికి మొదటి ప్రాదాన్యత ఇవ్వాలని నియోజకవర్గంలోని పలు గ్రామాలు తాగునీటి సమస్య ఉన్న నేఫథ్యంలో పరిశ్రమలకు నీటి సరఫరా కంటే ప్రజల తాగునీటి అవసరాలసు మొదటి ప్రాధ్యానత ఇవ్వాలని కోరారు. గ్రామాలకు బోర్‌వెల్స్ వేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధిపనులు వివిధ శాఖల పరిదిలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలకు కూడా ఎమ్మెల్యే కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా సంబందిత శాఖల అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈబేటీలో అదనపు కలెక్టర్ పాండు, మండలపార్టీ అద్యక్షుడు మదుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా రిజిస్టార్ సందీప్‌కుమార్



ప్రజాపక్షం /సంగారెడ్డి : ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా నూతనంగా నిమమితులైన సందీఫ్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా బాద్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. కొత్త బాద్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ వృతిపట్ల అంకితభావంతో పని చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రిజిస్ట్రేషణ్ శాఖకు సంబందించిన సేవలను పారదర్శకంగా నిబందనలు ప్రకారం వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# రెండవ రోజు సంగారెడ్డిలో దీక్ష కొనసాగించిన జగ్గారెడ్డి నిర్మల




ప్రజాపక్షం /సంగారెడ్డి : కేంద్ర ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్, కుమార్ కుమార్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా దీక్ష చేపట్టిన జగారెడ్డి దంపతులు రెండవ రోజు దీక్ష నిర్వహించారు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు రైతులు, వివిధ సంఘాల నాయకులు దీక్షా శిబిరానికి తరలి వచ్చి సంఘీభావంతెలిపారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య, నిజామాబాద్ మాజీ మేయర్ దర్మపురి సంజయ్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి దీక్షాశిబిరాన్ని దర్శించి జగ్గారెడ్డి దంపతులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాందీ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జగ్గారెడ్డి, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిపాల్‌రెడ్డి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు..వెంటనే అరెస్ట్ చేయాలి



ప్రజాపక్షం /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కంది మండలం ఎర్దనూరు గ్రామ పరిధిలోని సేవాలాల్ మహారాజ్ మాలదారణలో ఉన్న నేవావత్ గోపాల్‌పై జరిగిన ఘటనకు లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు నిరసన తెలిపారు. సంబందించి సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌లో మహిపాల్‌రెడ్డి పై ఎస్టీ ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు కావడాన్ని లంబాడా హక్కుల పోరాట సమితి స్వాగతించింది. భాదితులకు న్యాయం చేయాలంటూ ప్రజా గిరిజన సంఘాలు చేపట్టిన నిరసనలు ,దీక్షలు, నిరంతర ఒత్తిడి ఫలితంగానే కేసు నమోదైనదన సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లంబాడా హక్కుల పోరాట సమితి సంగారెడ్డి జిల్లా ఉపాద్యక్షుడు సురేష నాయక్, జిల్లా కార్యదర్శి మహేష్ రాథోడ్, మాట్లాడుతూ కేసుల నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి భాదితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాతోల్ మాజీ సర్పంఛ్ శంకర్‌నాయక్, బ్యాతోల్ మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్‌నాయక్, దీక్షా బాపులు ,నాయక్, జగదీష్, శ్రీనివాస్ ప్రకాష్ బీమ్‌రావు, సేవాలాల్ మహరాష్ట్ర పూజార్లు, గిరిజనలు, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం /కొండాపూర్ : వికలాంగుల హక్కుల పోరాట సమితి కొండాపూర్ మండల్ నూతన కమిటీని మండల కేంద్రమైన కొండాపూర్‌లో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దేవరం పల్లి అశోక్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈసందర్భంగా దేవరం పల్లి అశోక్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాదన కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి వికలాంగులు హక్కుల సాదన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు . మండలలోని ప్రతి గ్రామంలో కమిటలను ఏర్పాటు చేసి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అర్హులైన వికలాంగులకు పూర్తి స్థాయిలో అందేలా కృషి చేయాలని అన్నారు..నూతనగౌరవ అద్యక్షులు గా అశోక్, అద్యక్షులుగా అల్లం లప్లి వీరేశం ,ఉపాద్యాక్షులుగా ఎం.రాములు, ఎండి ముజీబ్ పెంటమ్మ, ప్రదాన కార్యదర్శిమారేపల్లి, నాగయ్య, కార్యదర్శులు రాములు, వెంకయ్య, నర్సింలు, కార్యవర్గ సభ్యులు శేఖర్, సుదాకర్ పాండు తదితరులు నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఇంటి స్థలాల కోసం తహసీల్దార్ వినతి:** కమీటీ ఎన్నిక అనంతరం నాయకులు కొండాపూర్ మండల తహసీల్దార్‌ను కలిసి మండలంలోని వికాలాంగులందరికి ఇంటి స్థలాలు, మంజూరు చేయాలని కోరుతూ వినత పత్రం సమర్పించారు. వికలాంగుల సమస్యలపై అదికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అందేలా చర్యలు తీసుకోవాలనికోరారు.

# సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాది రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



ప్రజాపక్షం /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాది రహిత జిల్లాగా తీర్చిదద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు , యువత సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ పాండు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీ రాజ్ శాఖ , ఎన్‌సీసీ మైభారత్ వాలంటీర్లు ఎంపిడిఓలు , సర్పంచ్‌లు తదితరులతో టీబీ ముక్త్ భారత్ అభియాన్ జోషి ఉన్నత స్థాయి జిల్లాకమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ఆర్ పాండు అద్యక్షతను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టీబి వ్యాదిని ముందస్తుగా గుర్తించడం పరీక్షలు ,నిర్వహించడం సత్వర చికిత్స అందించడం వంటి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాలని అదకారులను ఆదేశించారు .ప్రతి గ్రామంలో టీబీ లక్షణాలు, పరీక్షలు, చికిత్స, నివారణ, చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పరిశుభ్రతకు ప్రాదాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి సంబందిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా ప్రజా ప్రతినిధులు, అదికారులు, సమన్వయంతో పనిచేయాలని అన్నారు. టీబి నిర్మూలన కార్యక్రమాల్లో యువతను పెద్ద ఎత్తున బాగస్వాములను చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అదికారికి డాక్టర్ కె. లలితా దేవి మాట్లాడుతూ నేషనల్ ట్యూబర్క్స్ లోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రాం కింద జిల్లాలో టీబీ వ్యాది ముందస్తు గుర్తింపు సత్వర చికిత్స నివారణ కమ్యూనిటీ బాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. 2026 . సెప్టెంబర్ వరకు జిల్లాలో 1,750 టీబీ కేసులు నమోదయ్యాయని బాదతులకు అవసరమైనవైద్య సేవలు, అందిస్తున్నట్లు అదికారులు తెలిపారు. జిల్లాలో 7 ఫంక్షనలో ఎక్స్‌రే యాంత్రాలు, అందుబాటులో ఉన్నాయని 2026 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు నిర్దేశిత లక్ష్యంతో 109 శాతం ఎక్స్‌రే వినియోగం సాదించినట్లు ఆమె వెల్లడించారు. టీబీ బాదితులకు నిక్షయ్ పోషణ యోజన ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం అందించడంతో పాటు పోషకాహార సహాయం అందస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్, కింద జిల్లాలో క్షయ వ్యాది ప్రమాదానికి గురైయ్యే అవకాశం ఉన్న 144 గ్రామాలను గుర్తించి నిక్షయ్ శివిరి క్యాంపుల ద్వారా వల్నరబుల్, జనాబా టీబి స్క్రినింగ్ నిర్వహించనట్లు ఆమె తెలిపారు. కమ్యూనిటీ బాగస్వామ్యం అవుట్‌రీచ్ క్షేత్ర స్థాయి కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు బ్యాక్ స్థాయిలో ఎంపిడిఓలు, నేతృత్వంలో మైభారత్ వాలంటీర్లు ఎన్‌సిసి క్యాడెట్లతో జోష్, (జాయింట్ స్క్వాడ్ పర్ హెల్త్ టీబి ముక్తి భారత్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామ పంచాయతీలను టీబి రహిత పంచాయతీలుగాప్రకటించేందుకు నిర్ధేశించిన ప్రమాణాల ఆధారంగా గోల్డ్ సిల్వర్, బ్రాంజ్, మెడల్స్ సర్టిపికెట్లు, అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాగంగా టీబీ ముక్త్ బారత్ అభియన్‌లో భాగంగా జిల్లాలో గుర్తించిన 41 టీబి రహిత గ్రామాలకు సంబందించిన సర్టిపికేట్లను అదనపు కలెక్టర్ ఆర్ పాండు ,ఎంపిడీఓలు, సర్పంచ్‌లకు అందజేశారు. అలాగే మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సిసి విద్యార్థులకు కూడ సర్టిపికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. క్షయ వ్యాది రహిత బారత దేశ నిర్మాణంలో ప్రజలు ప్రజాప్రతినిధులు, అదికారులు యువత భాగస్వాములై సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి.ప్రోగాం అధికారిణి సిహెచ్ అరుణా కుమారి జెడ్పి సీఈఓ జిల్లా పంచాయతీరాజ్ అధికారి జిల్లా యువనజన అధికారి ఎన్‌సీసీ యూనిట్ కమాండర్ ఎంపిడిఓలు ,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.